RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఆగష్టు : 22 గురువారం సంపుటి : 28 సంచిక : 201

## మార్కాపురంలో

# నీటి కొరత లేకుండా చూస్తాం



## - టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు 21): పట్టణ ప్రజలకు నీటి కొరత లేకుండా నిరంతరం పర్య వేక్షిస్తున్నట్లు మార్కాపురం నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్మెంట్ ఇన్ఛార్జ్ కందుల రామిరెడ్డి తెలిపారు. త్రిపురాంతకం మండలం దూపాడు లోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను కందుల రామిరెడ్డి పరిశీలించారు. సమయం వృధా కాకుండా ఎప్పటికప్పుడు నీటి లభ్యతపై దృష్టి పెట్టాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో 33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్ , చెన్నకేశవ స్వామి మాజీ ధర్మకర్త మాలపాటి వెంకటరెడ్డి, టిడిపి యూత్ అధ్యక్షులు బొగ్గు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ ను కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 21): విజయవాడలోని ఆర్టీసీ భవన్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ బ్రహ్మానంద రెడ్డి, రవి వర్మ లను గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అంశాలను వారితో చర్చించారు. గిద్దలూరు ఆర్టీసీ బస్టాండ్ ను మరింత అభివృద్ధి చేయాలని, ప్రయాణికులకు మౌలిక వసతులను మెరుగు పరచాలని, నూతన బస్సులను ఏర్పాటు

2 లో

## శ్రీశైలం ఘాట్ రోడ్ లో

# విరిగిపడ్డ కొండ చరియలు



## - ఆగిన ట్రాఫిక్

అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల,(ఆగస్టు 21): పెద్ద దోర్నాల – శ్రీశైలం నల్లమల ఘాట్ రోడ్లో కొండచరియలు విరిగి పడటంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వివరాలలోనికి వెళితే శ్రీశైలం వెళ్లే నల్లమల ఘాట్ రోడ్ లోని తుమ్మల బయలు గిరిజన గ్రామం వద్ద కొండ చరియలు విరిగిపడటంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలిగింది. శ్రీశైలం వెళ్లే భక్తులు అసౌకర్యానికి గురయ్యారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు అడ్డంగా ఉన్న బండరాళ్లను తొలగించి ట్రాఫిక్ ను పునరుద్ధించారు.

## మాజి ఎంపీటీసీ సత్యం కు నివాళులు అర్పించిన

# మాజి ఎమ్మెల్యేలు అన్నా,ఉడుముల



అగ్ని న్యూస్,కొనకనమిట్ల (ఆగస్టు 21):మండలంలోని మునగపాడు గ్రామానికి చెందిన మాజి ఎంపిటిసి సభ్యులు అంకాల సత్యం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం వైసీపీ సమన్వయ కర్త అన్నా రాంబాబు ,మాజి ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస రెడ్డిలు, అంకాల సత్యం పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth



## ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ ను కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల

**మొదటి పేజి తరువాయి**

చేయాలని ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ డైరెక్టర్స్ గిద్దలూరు ఆర్టీసీ అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు.

## రాచర్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సిఐ రామకోటయ్య




అగ్ని న్యూస్, గిద్దలూరు(ఆగస్టు21): జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ సూచనల మేరకు గిద్దలూరు సిఐ జె.రామకోటయ్య రాచర్ల పోలీస్ స్టేషన్ ను బుధవారం సందర్శించి స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిష్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరును తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో పెండ్డింగ్ కేసులు అన్ని పూర్తి చేయాలని సూచించారు. స్టేషన్ రికార్డ్స్ తనిఖీ చేసి పెండింగ్ కేసులను త్వరగా విచారణ జరిపి కోర్ట్ కి పంపాలన్నారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు . ముఖ్యంగా గంజాయి, పేకాట, గుట్కా పై ప్రత్యేక నిఘ పెట్టి ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జంగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దొంగతనాలు జరగకుండా పోలీస్ అధికారులు రాత్రిపూట పెట్రోలింగ్ చెయ్యాలనీ, సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

## బాధ్యతలు స్వీకరించిన ఎస్సై నరసింహారావు




అగ్ని న్యూస్,కంభం: కంభం నూతన ఎస్సైగా నరసింహారావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా ఆయన బేస్తవారిపేట పోలీస్ స్టేషన్ నుండి కంభం పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. కంభం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై పులి రాజేష్ ఒంగోలు విఆర్ కు బదిలీ అయ్యారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## దివ్యాంగులకు విద్యా కానుక కిట్లు పంపిణీ



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఆగస్టు21): స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో 7 వ తరగతి చదువుతున్న దివ్యాంగ విద్యార్థిని బాణావత్ అంజలి బాయి కి బుధవారం హెడ్ మాస్టర్ వి.పిచ్చి రావు, స్పెషల్ ఎడ్యుకేటర్ సాధిక్ లు వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య చేతుల మీదుగా విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా రాజయ్య మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న బ్యాగ్, దుస్తులు, పాఠ్య పుస్తకాలను సద్వినియోగం చేసుకుంటూ తమ విద్యా ప్రమాణాలను మెరుగు పరచుకోవాలని కోరారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రతి ఒక్కరూ చేయూతనందించి వారికి సహకరించాలని, వారికి అన్నీ విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ఉపాధ్యాయ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు గర్భ కోశ శిబిరం ఏర్పాటు





అగ్ని న్యూస్,తర్లుపాడు (ఆగస్టు 21): మండలంలోని తాడివారిపల్లి గ్రామం లో పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో పశు గర్భ కోశ చికిత్స శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎదకు రాని,తిరగకట్టే పశువులకు పరీక్షలు నిర్వహించి అందుకు అనుగుణంగా చికిత్స చేసి మందులు అందజేశారు.దూడలకు నట్టల నివారణ మందులు తాపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పాడి పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడంతో పాటు ప్రస్తుతం పశు సంవర్ధక శాఖలో అమలులో ఉన్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ మార్కాపురం సహాయ సంచాలకులు డాక్టర్ బి చిన్న బాలు నాయక్, డాక్టర్ డి విష్ణువర్ధన్ రెడ్డి, విఎఎస్ , డాక్టర్ కె వి రాజశేఖర్ రెడ్డి , డాక్టర్ ఏ. నాగార్జున రెడ్డి విఎఎస్ విడి , పూసలపాడు , పశు సంవర్ధక శాఖ సిబ్బంది మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన క్లస్టర్ ఇంచార్జ్ కందుల




అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు21):పట్టణంలో ఎస్వీకేపీ కళాశాలలో బుధవారం మాగుంట సుబ్బరామిరెడ్డిట్రస్ట్ తరఫున క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా టిడిపి పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ కందుల రామిరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం నియోజకవర్గంలో 32 టీం ల కి  మాగుంట ట్రస్ట్ తరఫున మార్కాపురం నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సహించడానికి ఈ విధమైనటువంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రకాశం జిల్లాలో అన్ని నియోజక వర్గాలలో పంపిణీ చేస్తున్నారని అలాగే వేసవి కాలంలో  మార్కాపురం ప్రాంతంలో మంచినీటి సరఫరా కూడా చేశారని మాగుంట కుటుంబసభ్యులకు  మాగుంట శ్రీనివాస్ రెడ్డికి, మాగుంట రాఘవరెడ్డికి మార్కాపురం ప్రజానీకం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ సాయికుమార్, పట్టణ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, తర్లపాడు అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, 33 వ వార్డు కౌన్సిలర్ నాలి  కొండయ్య యాదవ్,  చెన్నకేశవ స్వామి మాజీ ధర్మకర్త  మాలపాటి వెంకటరెడ్డి, మండల  టిడిపి యూత్ అధ్యక్షులు బొగ్గు శేఖర్ రెడ్డి, జనసేన జిల్లా నాయకులు సాధిక్, బిజెపి నాయకులు పీవీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలను తనిఖీ చేసిన తహసిల్దార్



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు21):మండల తహసిల్దార్ యం ఆంజనేయ రెడ్డి గిద్దలూరు  మండలంలోని అంబవరం, ఎల్లుపల్లి గ్రామ సచివాలయాలను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు.  ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు త్వరిత గతిన పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి తెలియజేశారు.

## అసాంఘింక కార్యక్రమాలకు పాల్పడే వారి సమాచారం ఇవ్వండి




### -  భాద్యతలు చేపట్టిన ఎస్సై వి.వేమన

అగ్ని న్యూస్,పొదిలి (ఆగస్టు21): పోలీస్ స్టేషన్ కు సాదరణ బదిలీలలో భాగంగా విఆర్ నుంచి పొదిలి ఎస్సై గా వి.వేమన బుధవారం బాద్యతలు చేపట్టారు.పట్టణంలో ఉన్న ప్రధాన సమస్యలపై దృష్టి సారిస్తానని ముఖ్యంగా ట్రాఫిక్తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తన దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు.తన పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన సమాచారం ఇవ్వాలని అలాంటివారిపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ఎస్సై తెలిపారు.శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎట్టిపరిస్థితుల్లో సహించమని హెచ్చరించారు .

## హిందూ పాఠశాల ఎస్ఎంసి ఛైర్మన్ కు సన్మానం



అగ్ని న్యూస్,తర్లుపాడు (ఆగస్టు 21):: మండల కేంద్రమైన తర్లుపాడులో గల ప్రాథమిక హిందూ పాఠశాలలో నూతన  ఎస్ఎంసి చైర్మన్, వైస్ చైర్మన్లు గా  ఎన్నుకోబడిన పఠాన్ ఫిరోజ్ ఖాన్, ఈర్ల వరలక్ష్మి లను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాత్రికేయ మిత్రులు శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కొరకు సహకరించాలని ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు కోరారు. యువకుడు, ఉత్సాహవంతుడైన చైర్మన్ ఫిరోజ్ ఖాన్ పాఠశాల అభివృద్ధికి సహకరించగల సమర్థుడేనని పాత్రికేయ సోదరులు కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు మస్తానయ్య, ఉపాధ్యాయులు నజీర్, వెంకటేశ్వర్లు, కృష్ణకుమారి, విజయ, పాత్రికేయులు కాశీశ్వర్ రెడ్డి,రామయోగి, సుమంత్, తిరుపతి, చిన్న కాశయ్య, రామకృష్ణారెడ్డి, రంగారెడ్డి, శ్యామ్, బాలు, అల్లూరయ్య, వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

## టిడిపి ఇన్చార్జ్ గూడూరి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్సై అనిల్ కుమార్



అగ్ని న్యూస్,పెద్దారవీడు (ఆగస్టు 21): మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పి. అనిల్ కుమార్ యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుని బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల విషయంలో ఎటువంటి రాజీ లేకుండా నిష్పక్షపాతంగా నిర్వహించాలని, అలాగే వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి , వారి సమస్యలు పరిష్కారానికి  కృషి చేయాలని ఎస్సై. అనిల్ కుమార్ ను కోరారు.




## దోర్నాల ఎస్సైగా వి మహేష్ బాధ్యతల స్వీకరణ

అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (ఆగస్టు 21):పెద్ద దోర్నాల మండలానికి ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా  ఎస్సైగా వి మహేష్  బుధవారం నాడు బాధ్యతలు చేపట్టారు. పెద్ద దోర్నాలలో పని చేస్తున్న అంకమ్మరావు సాధారణ బదిలీలలో మార్కాపురంనకు బదిలీ కాగా ఆయన స్థానంలో ఎస్సై మహేష్ రావడంతో ఎస్సై అంకమరావు ఆయనకు బాధ్యతలు అప్పజెప్పారు. నూతనముగా బాధ్యతలు చేపట్టిన మహేష్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు సంఘవిద్రోహ కార్యక్రమాలు జరుగుతున్నా సమాచారమిస్తే సంబంధితబాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అదేవిధంగా పట్టణములో ట్రాఫిక్ కు సమస్యలకు పరిష్కారం దిశగా పనిచేస్తానని ఆయన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఎస్సై కి పాత్రికేయులు, మండలంలోని వివిధ పార్టీల నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## సుదర్శన క్రియ యోగా తో సంపూర్ణ ఆరోగ్యము



అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్టు 21):మండలంలోని ముళ్లపాడు  గ్రామంలో ఉన్న గంజి వీరభద్రయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సాయంత్రము ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో సుదర్శన క్రియ ఫాలో ప్ జరిగిందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి తెలిపారు. గతంలో నేర్చుకున్న వారికి రెండు వారాలకు ఒకసారి విద్యార్థిని విద్యార్థులకు ఫాలో ఆప్ చేయడం ఆర్ట్ ఆఫ్ లివింగ్ కర్తవ్యమని తెలిపారు. అలాగే ప్రతిరోజు ఉదయం ఒక గంట వ్యాయామంతో పాటు సూక్ష్మ ప్రాణాయామములు, సూర్య నమస్కారములు, చిన్న చిన్న ప్రక్రియలు సుదర్శన క్రియ చేయడంతో పిల్లల్లో నిత్యం శక్తి ప్రవాహం జరుగుతూ ఉంటుందన్నారు. ఉజ్జయి శ్వాసతో ప్రాణాయామములు, భస్త్రిక ,రోజు నిత్యసాదన చేస్తున్న పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఆనందంగా ఒత్తిడికి లోను కాకుండా రోజంతా ఐశ్వర్యం పొందుతూ ఆనందంతో నిరంతరం ఉల్లాసంగా గడుపుతారన్నారు. ఈ కార్యక్రమములో  కొండా లక్ష్మీదేవి ప్రిన్సిపాల్ గంజి వీరభద్రయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సంబంధిత టీచర్లు పాల్గొన్నారు.




## సంజయ్ రాయ్ ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి

### - కలకత్తాలో జూనియర్ డాక్టర్ హత్యకు నిరసనగా పొదిలి బిట్స్ బి ఫార్మసీ విద్యార్థుల ర్యాలీ

అగ్ని న్యూస్,పొదిలి (ఆగస్టు 21):ఆగస్టు 9న పీజీ వైద్య విద్యార్థి డాక్టర్ మౌనితను కలకత్తా ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ హాస్పటల్ నందు సివిల్ వాలంటీర్ సంజయ్ రాయ్ అత్యంత కిరాతకంగా రేప్ చేసి హత్య చేసినందుకు, నిరసనగా బుధవారం పొదిలి పట్టణంలో బిట్స్ (బెల్లంకొండ కాలేజీ) బి ఫార్మసీ విద్యార్థుల ఆధ్వర్యంలో పొదిలి పోలీస్ స్టేషన్ దగ్గర నుండి పెద్ద బస్టాండ్ సెంటర్ వరకు భారీ  ర్యాలీ నిర్వహించి తీవ్ర నిరసన  తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల యం డి  బెల్లంకొండ విజయలక్ష్మి, కాలేజీ అధ్యాపకురాలు మెహ్రాజ్, విద్యార్థులు కుమారి బి.శిరీష, పి.మౌనిక,సంజీవ్ నాయక్ తదితరులు  ప్రసంగిస్తూ సివిల్ వాలంటర్ సంజయ్ రాయ్ ఆగస్టు 9వ తేదీన కలకత్తా ఆర్జీ కార్ మెడికల్ కాలేజీ హాస్పిటల్ లో డాక్టర్ మౌనితను అత్యంత కిరాతకంగా రేప్ చేసి హత్య చేస్తే ... ఇంతవరకు నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం చాలా దుర్మార్గమని వ్యాఖ్యనించారు. ఇంతవరకు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిందితులను అరెస్ట్ చేయకుండా నిందితులను కాపాడుకుంటూ నోరు మెదపకుండా మొద్దు నిద్ర పోతుందని ప్రశ్నించారు ? పీజీ వైద్య విద్యార్థి  డాక్టర్ మౌనిత అక్కడి హాస్పటల్లో జరుగుతున్న సెక్స్ రాకెట్, ఆర్గాన్ ట్రేడ్, డ్రగ్ మాఫియా బయట పెట్టినందులకు ఆమెను అత్యంత కిరాతకంగా రేప్ చేసి, హత్య చేయించారని... దీని వెనుక  పాత్ర ఉన్నవారందరిని కఠినంగా శిక్షించాలని కోరారు. మణిపూర్ సంఘటనపై గగ్గోలు పెట్టిన  ప్రధాన ప్రతిపక్ష నాయకులు ఈ రోజు ఏమి చేస్తున్నారన్నారు. నిందితులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించి,బాధిత కుటుంబానికి తగు న్యాయం చేకూర్చి, ప్రభుత్వ ప్రైవేట్ వైద్యులకు పూర్తి రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో  ప్రిన్సిపాల్ నారాపు శెట్టి నాయుడు,బిఇడి కాలేజీ ప్రిన్సిపాల్ తోట శ్రీనివాసులు,అసోసియేట్ ప్రొఫసర్ ఝాన్సీ ప్రియనాయుడు, నేలటూరి డిబ్బారెడ్డి, భార్గవ నాయుడు, అబ్దుల్లా,రఫి,ముల్లంగి ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే   only soft copy



## నూతన తహసీల్దార్ ని కలసిన బీజేపీ నేతలు

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్టు21):పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అప్పిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో బుధవారం మండల ఏం ఆర్ ఓ ఆంజనేయ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా ఓ బి సి మోర్చ కార్య వర్గ సభ్యులు వీరచక్రం, పట్టణ ఉపాధ్యక్షులు ఏం వి రమణ,సీనియర్ నాయకులు శివపురం రవి పాల్గొన్నారు.

## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన వెంకట రెడ్డి




అగ్నిన్యూస్,పెద్దారవీడు(ఆగస్టు21):మండల పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా నియమితులైన అనిల్ కుమార్ ను బుధవారం నాడు పోలీస్ స్టేషన్లో మండల టిడిపి మాజీ అధ్యక్షులు వెన్న వెంకట రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు అనేక విషయాలు పై చర్చించారు.

## భారత్ బంద్ ప్రశాంతం

అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్టు21): ప్రకాశం జిల్లా మార్కాపురం డివిజన్లో భారత్ బంద్ ప్రశాంతంగా కొనసాగింది. మార్కాపురం మండలంలో గల ప్రైవేటు విద్యాసంస్థలు, గవర్నమెంట్ ఆఫీసులు భారత్ బంద్ కు స్వచ్ఛందంగా ముందుకు రావడము స్వచ్ఛందంగా ముందుకు రావడం హర్షించదగిన విషయం అని ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ వ్యతిరేక పోరాట సమితి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 1 వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ ఎస్టీ వర్గీకరణ ఆర్టికల్ 341 ప్రకారము రాజ్యాంగ సవరణ చేయకుండా ఎస్సీ ఎస్టీలను విభజించడం సరైన పద్ధతి కాదని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ గుంటి చిన్న వెంకటేశ్వర్లు ,న్యాయవాది దార్ల రత్న కుమార్ ,న్యాయవాది మెండెం కాశి శ్వరరావు, న్యాయవాది తూమాటి చెన్నకేశవులు, ప్రతిభ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ లింగాల శ్రీనివాసులు, కూకట్లపల్లి వెంకటాద్రి, జనుమాల జకరయ్య, నూతలపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.












Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)